సాక్షి 24/6/2017

# పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

## ఎంఎస్ఎంఈలకు దాసరి రామకృష్ణ సూచన



మాట్లాడుతున్న సదస్సు కన్వీనర్ దాసరి రామకృష్ణ

**లబ్బీపేట(విజయవాడ) :** ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపార ధోరణుల్లో మార్పు వచ్చిందని, ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మనుగడ సాధించవచ్చునని ఎఫ్ట్రానిక్స్ ఎండీ, సీఐఐ సదస్సు కన్వీనర్ దాసరి రామకృష్ణ అన్నారు. కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ), దాని అనుబంధ టెక్నాలజీ ఫెసిలిటేషన్ సెంటర్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. మహాత్మాగాంధీ రోడ్డులోని హోటల్ మినర్వాగ్రాండ్‌లో నిర్వహించిన సదస్సులో దాసరి రామకృష్ణ మాట్లాడుతూ ఇండస్ట్రీ 4.0 ప్రస్తుత ధోరణులను భంగపరుస్తుందని, ప్రక్రియల్లో కచ్చితత్వం, సమర్థతను పెంచే ఒక ఆధునాతన పర్యావరణాన్ని సృష్టించే ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. దేశీయ ఎంఎస్ఎంఈలు, తమ ఉనికిని కోల్పోకుండా, గ్లోబల్ ఎకానామిక్‌లో ముందంజలో ఉండటానికి మార్పును ఆమోదించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అందుకు ఇదే కీలకమైన సమయంగా పేర్కొన్నారు. సీఐఐ ఏపీ రాష్ట్ర మండలి చైర్మన్ జేఎస్ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ సమూహాలలో తాజా టెక్నాలజీపై అవగాహన కలిగించేందుకు టెక్నాలజీ ఫెసిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో కృషి చేయడం ప్రశంసనీయమన్నారు. సీఐఐ-టీఎఫ్‌సీ బ్రోచర్‌ను దాసరి రామకృష్ణతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టెక్నాలజీ ఫెసిలిటేషన్ డైరెక్టర్ అమిత్ త్రిపాఠి పాల్గొన్నారు.

Scanned by CamScanner